# అనుమతులు లేకుండా శ్రీవిజ్ఞాన్ స్కూల్ నిర్వహణ ..?




- విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- ఫైర్ అనుమతులు నిల్
- డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లు

**దశ, మణుగూరు :** మణుగూరులో నడుస్తున్న శ్రీవిజ్ఞాన్ స్కూల్‌కు ప్రభుత్వం నుండి కనీస అనుమతులు లేకుండా స్కూల్ నిర్వహించడం గమనార్హం. ప్రభుత్వం విద్యర్థుల రక్షణపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్తున్నా.. మణుగూరులోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తుండటంతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తల్లదండ్రులు వాపోతున్నారు. విద్యాబుద్దులు చెప్పాల్సిన విద్యాసంస్థలే కనీస నిబంధనలు పాటించకపోతే భవిష్యత్ తరాలకు ముప్పు రాబోతుందని మణుగూరు ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా పాటించాల్సిన నియమాలు పాటించకుండా పసి ప్రాణాలతో చెలగాటం ఆడుకోవడం మణుగూరులో తీవ్ర చర్చనీయాంశం అయింది. కనీస పర్మిషన్‌లు లేకుండా శ్రీవిజ్ఞాన్ స్కూల్ నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు మణుగూరులో వ్యక్తమవుతున్నాయి. అసలు ఫైర్ శాఖ నుండి అనుమతులు లేకపోవడం, కనీస రక్షణగా తగజాగ్రత్తలు లేకుండా శ్రీవిజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం స్కూల్ అనుమతులకు ఎలా ధరఖాస్తు చేసిందని, సంబంధిత అధికారులను ఇన్నిరోజులు ఏం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

> **పూర్తి వివరాలు తెలుసుకోవాలి**
>
> మణుగూరు శ్రీ విజ్ఞాన్‌కు ఫైర్ అనుమతులపై ప్రస్తుత మణుగూరు ఇన్‌ఛార్జ్ లీడింగ్ ఫైర్‌మెన్ వెంకటాద్రిని దశ వివరణ కోరగా ఉన్నతాధికారులను తెలుసుకొని చెప్తామన్నారు.
>
> **- వెంకటాద్రి**
> **లీడింగ్ ఫైర్‌మెన్,మణుగూరు**

### పసి ప్రాణాలతో చెలగాటం

శ్రీవిజ్ఞాన్ స్కూల్ నిర్వాహణలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగా స్కూల్ బస్సులో ప్రయాణించే వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తల్లదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీవిజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం సంబంధిత అధికారులను తప్పుదోవపట్టిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని డ్రైవర్ గా పెట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అధికారులకు మాత్రం స్కూల్‌లో పనిచేయకుండా బయట వేరే ఉద్యోగం చేసే డ్రైవర్ల లైసెన్సులు సమర్పించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ఇలా అధికారులను తప్పుదోవపట్టిస్తూ శ్రీవిజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం బస్సులు నిర్వహిస్తున్నారని విద్యార్థల తల్లిదండ్లులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యర్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా కాపాడాలని తల్లిదండ్రులు ముక్తకంఠంతో కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేకపోవడం గమనార్హం.




# స్వచ్ఛ సర్వేక్షన్ లో జాతీయ స్థాయిలో గుర్తింపుకు సహకరించాలి

- ప్లాస్టిక్ నిషేధంతో స్వచ్ఛ సూర్యాపేట లక్ష్యం: మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో సూర్యాపేట పట్టణానికి జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తెచ్చుకోవాలంటే ప్రజల భాగస్వామ్యం కీలకమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో భాగంగా గురువారం భాస్కర్ ఇన్ బ్యాంకెట్ హాల్ లో పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్ యజమానులతో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. తిన్న ఆహారం వృథా కాకుండా హోటల్ యజమానులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో సూర్యాపేట పట్టణాన్ని జాతీయ స్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు చురుకుగా పాల్గొని సూర్యాపేటకు మరొక్కసారి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హనుమంత రెడ్డి మాట్లాడుతూ 2026లో సూర్యాపేటను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని,సూచనలు,సలహాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, మున్సిపల్ మేనేజర్ బుచ్చి బాబు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డీఈ సత్యారావు, టీపీఓ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ యండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, యాదగిరి టెక్నికల్ పర్సన్ రంజిత్ కుమార్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, దిలీప్ పట్టణంలోని ఫంక్షన్ హాల్ రెస్టారెంట్, హోటల్స్ యజనులు తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారుడు కాటిక శంకర్ కు ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డు


- అవార్డును ప్రశాంత్ రెడ్డి కి అంకితం చేస్తూ శంకర్ భావోద్వేగం



**దశ, రంగారెడ్డి :** యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన కాటిక శంకర్ కళా రంగంలో విశేష సేవలు అందిస్తున్నారు. మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ప్రోత్సాహం వలన కాటిక శంకర్ విజయానికి కీలకంగా నిలిచింది. అవార్డును ప్రశాంత్ రెడ్డి బంటి గారికి అంకితం చేస్తూ శంకర్ భావోద్వేగంగా స్పందించారు కళాకారులను ప్రోత్సహిస్తున్న ప్రశాంత్ రెడ్డి బంటి గారి సేవలను పలువురు అభినందించారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామం కి చెందిన కాటిక జంగయ్య సాలమ్మ దంపతులు కు నాలుగోవ కుమారుడైన కాటిక శంకర్ గత 20 సంవత్సరాలుగా సేవలు చేస్తూ తన ప్రాణంగా చెడు మంచి కార్యక్రమాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు . ఈ సందర్భంగా కాటిక శంకర్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు తనకు రావడం ఎంతో గర్వంగా ఉందని ఈ గౌరవానికి తనకు దైవ సమానులైన మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కి అంకితం చేస్తున్నారని తెలిపారు తన ప్రతిభను గుర్తించి ప్రోత్సహించి ఆయన సహాయం లేకపోతే ఈ స్థాయికి చేరుకోవడం కష్టమని అన్నారు. నలుగురు సమక్షంలో అవార్డు స్వీకరించడం తన జీవితంలో మర్చిపోలేని క్షణాలను పేర్కొన్నారు. అవార్డుకు తనకు ఎంపిక చేసిన అల్లిబిల్లి మహేందర్ , అశోక్ , దారమల్ల రమేష్ లు అందజేశారు. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామీణ కళాకారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంచినీటి ప్రశాంత్ రెడ్డి బంటి సేవలు అభినందిస్తూ ఇలాంటి వ్యక్తులకు ప్రోత్సాహం వల్లనే మన సంప్రదాయాలు మన కలలు పరిగణంలోకి వస్తాయి అని పేర్కొన్నారు.

# తేజస్వీ సూర్య వ్యాఖ్యలు తెలంగాణ అస్తిత్వానికే అవమానం: బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి డిమాండ్



**దశ, రంగారెడ్డి:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్‌పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, నాలుగు కోట్ల ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరిచేలా ఉన్నాయని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం విలేఖరులతో మాట్లాడిన ఆయన, ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటులో పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా జరిగిన ప్రక్రియ. దీనిని మత ప్రాతిపదికన, తీవ్ర రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం తేజస్వీ సూర్య చారిత్రక అజ్ఞానానికే కాక, భారత రాజ్యాంగాన్ని అవమానించడమే అవుతుంది" అని పాండురంగారెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన బీజేపీ ఎంపీలు తమ పార్టీ సహచరుడి వ్యాఖ్యలను ఖండించి, రాష్ట్ర ప్రయోజనాల కోసం నిలబడాలి. తెలంగాణ అస్తిత్వంపై దాడి చేసే ఏ శక్తినైనా ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని కప్పాటి పాండురంగారెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రధాన డిమాండ్ల సాధనకై ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు తరలిరావాలి

- టీజీఈ జెఏసి జిల్లా చైర్మన్ ఎస్.కె జానిమియా, అడిషనల్ సెక్రటరీ జనరల్ తంగేళ్ల జితేందర్ రెడ్డి




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొనే ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై టీజీఇ జెఏసి సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంత చేయాలని టిజిఈ జేఏసీ సూర్యాపేట జిల్లా చైర్మన్ ఎస్ కే జానీమియా, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తంగేళ్ల జితేందర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు కార్మికులు పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిజీఈ జేఏసీ కో చైర్మన్లు ఎన్.సోమయ్య, పుప్పాల వీరన్న, పబ్బతి వెంకటేశ్వర్లు, గెజిటెడ్ అధికారుల సంఘం సెక్రటరీ పాండు నాయక్, రవికుమార్, కో చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, దండ శ్యాంసుందర్ రెడ్డి, భూపతి వెంకన్న, డిప్యూటీ సెక్రటరీ దున్న శ్యామ్, లక్కపాక ప్రవీణ్, డాక్టర్ బట్టు గోపి, కోశాధికారి ఆకాష్ వర్మ, గెజిటెడ్ లెక్చరర్ల సంఘం కార్యదర్శి కృష్ణ, ఎం సైదులు, పోతురాజు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

## ఎమ్మెల్యే మల్రెడ్డిపై "మంచిరెడ్డి" ద్వయం పైచేయి?

- ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న ప్రతిపక్షం... గత పాలకులపై ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్న అధికార పక్షం




**దశ, రంగారెడ్డి ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రాజకీయాలు సరికొత్త మలుపు తిరుగుతున్నాయి. ప్రజా సమస్యలు, అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కేవలం మాటలకే పరిమితమవుతున్నారనే విమర్శలు క్షేత్రస్థాయిలో వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఆయన తనయుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) నిరంతరం ప్రజా సమస్యలపై గళమెత్తుతూ ఎమ్మెల్యేను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల గురించి ప్రశ్నిస్తే, వాటికి పరిష్కార మార్గాలు చూపాల్సింది పోయి.. ఎమ్మెల్యే కేవలం గత పాలకులపై ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పెడచెవిన పెట్టడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిందనే చర్చ సాగుతోంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి దీటుగా బీఆర్ఎస్ సీట్లు సాధించగా, మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని మున్సిపాలిటీని బీఆర్ఎస్ దక్కించుకోవడం విశేషం. ప్రజాక్షేత్రంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి వేస్తున్న రాజకీయ వ్యూహాల్లో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చిక్కుకున్నారనే అభిప్రాయం నియోజకవర్గంలో బలంగా వినిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పటికీ ప్రజాదరణను కాపాడుకోవడంలో ఎమ్మెల్యే వైఫల్యం చెందడం, మరోవైపు ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజలకు అండగా ఉంటూ బీఆర్ఎస్ పుంజుకోవడం ఇప్పుడు ఇబ్రహీంపట్నంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో నియోజకవర్గ రాజకీయాలను ఏ తీరానికి చేరుస్తాయో వేచి చూడాలి.

# ప్రణాళికతో సమస్యల పరిష్కారం వేగవంతం

❖ ప్రతి గ్రామపంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి
❖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో గురువారం మండల స్థాయి సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ IAS ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా మండలంలో రహదారి భద్రత "అరైవ్-అలైవ్", వ్యవసాయం, విద్య, వైద్యం, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళా సంఘాలు వంటి విభాగాల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు వివరించారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ IAS మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామ స్థాయి వరకు సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గ్రామసభలు, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహించామని చెప్పారు. అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమగ్ర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందుగానే బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో మెనూ తప్పనిసరిగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. డ్రాప్అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చాలని అధికారులను ఆదేశించారు.

ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, వేసవి తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చేయూత వంటి పథకాల అమలులో అర్హులకే లబ్ధి అందేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అనంతారం గ్రామంలో భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ సమస్యపై ప్రజాప్రతినిధులు వివరించగా, సురక్షిత తాగునీటి సరఫరా కోసం మిషన్ భగీరథ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## రాధిక స్కూల్‌పై తప్పుడు ప్రచారం మానుకోవాలి

❖ విద్యార్థులకు, తల్లిదండ్రులకు మాపై పూర్తి నమ్మకం ఉంది
❖ రాధిక స్కూల్ ప్రిన్సిపల్ నరేష్



**మణుగూరు, దశ:** రాధిక కాన్సెప్ట్ స్కూల్‌కు ప్రభుత్వ పరంగా అన్ని అనుమతులు ఉన్నాయని మా విద్యాసంస్థపై తప్పుడు ప్రచారం మానుకోవాలని రాధిక స్కూల్ ప్రిన్సిపల్ నరేష్ తెలిపారు. గురువారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు మా విద్యాసంస్థను నేరుగా ఎదురుకోలేక, అత్యుత్తమ ఫలితాలు సాధించలేక, విద్యార్థుల తల్లిదండ్రుల మనస్సు గెలుచుకోలేక ఇలా తప్పుడు వార్తలు ప్రచారం చేపిస్తున్నారన్నారు. మా స్కూల్‌లో చదివే ప్రతి విద్యార్థికి, వారి తల్లిదండ్రులకు మాపై పూర్తి నమ్మకం ఉందన్నారు. మణుగూరు, అశ్వాపురం మండలాల ప్రజలు కూడా తప్పుడు ప్రచారం నమ్మవద్దని తెలిపారు. రానున్న పదవ తరగతి ఫలితాల్లో కూడా రాధిక స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** మాస శివరాత్రిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో గురువారం శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి, గంగాదేవి శివుడు, చండీశ్వరుడు ఉత్సవ విగ్రహాలకు నూతన వస్త్రములు అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు. అంతకుముందు మూలవిరాట్ శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారి కళ్యాణాన్ని ఆసాంతం తిలకించారు.

ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురలీధర్ మాట్లాడుతూ 2026 ఆంగ్ల సంవత్సరము నుండి ప్రతినెలా మాస శివరాత్రి రోజున ఉదయం 10 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెళ్ళికాని యువతీ యువకులు ఈ కళ్యాణంలో పాల్గొన్నట్లయితే శీఘ్రముగా కళ్యాణము జరిగి ఒక ఇంటి వారు అవుతారని తెలిపారు. కళ్యాణ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు బేలిదే అశోక్, సహాయ కార్యదర్శిలు దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు, కక్కిరేణీ పద్మ, అశోక లక్ష్మి, మోదుగు లక్ష్మారెడ్డి, తెడ్ల పల్లవి, యామా వీరలక్ష్మీ, కుక్కడపు కృష్ణమూర్తి, వరలక్ష్మి, కనకరత్నం, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




## నిర్లక్ష్యంగా నడపటం వల్లే నిత్యం రోడ్డు ప్రమాదాలు

❖ ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలను అరికట్టాలి
❖ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ లు అన్నారు. గురువారం మునగాల మండల పరిది ఆకుపాముల గ్రామంలోని మాంటిస్సోరీ పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు పాటించకుండ నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఎక్కువ మంది మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన వారే ఉన్నట్లు తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడపటంతో రోడ్డు ప్రమాదంలో గాయాలై ఆసుపత్రి పాలై మృతి చెందడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు. చిన్న తప్పు పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందన్నారు. రోడ్డుపై బైకులు, స్కూటీలు నడిపే వారు క్రమం తప్పకుండా వాహనము నడిపే సమయంలో హెల్మెట్




ధరించాలన్నారు. కార్ నడిపే వారు సీట్ బెల్ట్ ధరించకుండా వాహనం నడపరాదు అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనాలు నడిపే వారు ఇంటి వద్ద మీ కొసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారన్న విషయం గుర్తుంచుకోని వాహనాలు నడపాలన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు, పాఠశాల బస్సు డ్రైవర్లకు, ఉపాధ్యాయులకు, పాత్రికేయులకు హెల్మెట్లు అందించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి బాధ్యతగా సీట్ బెల్ట్ ధరించి అందరికీ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలానీ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్, ఎస్ఐ అజయ్, స్కూల్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు: సద్దాం షేక్



**దశ, ఖమ్మం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు దేశ పార్లమెంటు గౌరవాన్ని తగ్గించడమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీసిన ఘటనగా భావించాల్సి ఉంది అని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు సద్దాం షేక్ అన్నారు. రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య ప్రక్రియల ద్వారా, దశాబ్దాల ప్రజా ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ఇలాంటి వ్యాఖ్యలతో అవమానించడం అత్యంత ఖండనీయమైనది అని అన్నారు. తెలంగాణ గౌరవం, ఆత్మగౌరవం విషయంలో ఎలాంటి రాజీ ఉండదనే సందేశాన్ని దేశానికి తెలియజేయాల్సిన బాధ్యత ఇప్పుడు తెలంగాణ ప్రజాప్రతినిధులపై ఉంది అని అన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట కార్యాలయం ప్రారంభం



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా కార్యాలయాన్ని సూర్యాపేట లోని రామలింగేశ్వర థియేటర్ చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు యామా రమేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యాలయంలో జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు సర్వీస్ సంబంధిత విషయాలు, సేవలు అందించబడునని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ సంఘం సేవలు వినియోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్వతం సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జూలకంటి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి హరిప్రసాద్, జిల్లా కోశాధికారి సురభి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు బైరు తిరుమలేష్, అమరవాది బ్రహ్మ చారి, జిల్లా కార్యదర్శులు నాగిరెడ్డి జితేందర్ రెడ్డి, బట్టిపల్లి సాయి కుమార్, రేపాల రజని, ఏలే గోవర్ధన్, కడారి నిర్మల, బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా మహిళా కో కన్వీనర్ మన్నే శ్రీదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఓరుగంటి కృష్ణ మోహన్, కనకటి ఉపేందర్, యామా సంతోష్ కుమార్, గడ్డం కృష్ణారెడ్డి, మైనంపాటి కోటి రెడ్డి, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న పురస్కారం అందుకున్న కొరపాక అంజి మాదిగ



**దశ ఓయూ:** డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వజయంతిసందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత రత్న పురస్కారాల కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ కొరపాక అంజి మాదిగ దళిత రత్న పురస్కారం అందుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమంలో కట్టుబడి పనిచేస్తూ, సామాజిక సేవలో ముందుండి సేవలందిస్తున్నందుకు ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు కృషి చేయడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తన ప్రయాణాన్ని గుర్తించి, మహనీయుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా అన్ని విధాల సహకరిస్తూ దళిత బహుజన పేద వర్గాల కుటుంబాలకు అండగా నిలిచినందుకు ఈ గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దళిత రత్న పురస్కారాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై. అశోక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింతగా కృషి చేస్తానని కొరపాక అంజి మాదిగ పేర్కొన్నారు.

## రోడ్డు భద్రతకు కంటి వెలుగు

❖ ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి

**దశ, మణుగూరు :** ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మణుగూరు సబ్‌డివిజన్ పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేకంగా గురువారం కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి డ్రైవర్ల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 200 మందికి పైగా ఆటో, లారీ, కార్ డ్రైవర్లు హాజరై తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు డ్రైవర్లకు కంటి ఆరోగ్యంపై సూచనలు అందిస్తూ, సమయానుకూలంగా పరీక్షలు చేయించుకోవడం రోడ్డు ప్రమాదాలను నివారించడంలో కీలకమని వివరించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రతలో డ్రైవర్ల పాత్ర అత్యంత ముఖ్యమని, ఆరోగ్యకరమైన దృష్టి ఉండడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడూళ్ళ బయ్యారం, అశ్వాపురం, మణుగూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, మణుగూరు ఎస్సైతో పాటు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి సంజీవరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని 21వ వార్డు జీపీఎస్ రాజీవ్ నగర్‌లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం పాఠశాలలో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హెచ్ఎం రూప కళాభాయి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలోని గరిష్ట 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలకడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను బోధిస్తున్నందున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలన్నారు. మౌలిక వసతుల కల్పన కోసం దాతల సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, జ్యోతి, కమల, స్వప్న, శంకర్ ప్రసాద్, పుష్ప రాణి తదితరులు పాల్గొన్నారు.